సచివాలయాల సేవలను విస్తృతం చేయాలి

కలెక్టర్ సూర్యకుమారి

నారాయణపురం రేషన్ డిపో, సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం: సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు మరింతగా పెంచాలని సిబ్బందిని, కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. మండలంలోని జమ్ము నారాయణపురం గ్రామ సచివాలయాన్ని, రేషన్ డిపోను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకం క్రింద లబ్దిదారులకు అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీని పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నారాయణపురం సచివాలయంలో సిబ్బంది హాజరును, రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పోషకాహార పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, మెనూ అమలు, వేక్సినేషన్, ఆరోగ్య తనిఖీలపై ఆరాతీశారు. జల జీవన్ మిషన్ పనులు, నాడూ-నేడు పనులపై ప్రశ్నిం చారు. గ్రామంలో జరుగు తున్న జగనన్న గృహనిర్మాణం అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గుండాల నరేష్ కోరిక మేరకు, కాలనీలో గ్రావెల్ రోడ్లు నిర్మాణానికి రూ.5లక్షలను కేటాయించారు. వెంటనే రహదారులు వేయాలని సర్పంచ్‌ను కోరారు. రహదారులు పూర్తయినవెంటనే ఇళ్ల నిర్మా ణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఎన్‌డబ్ల్యూపిసి ని వినియోగంలోకి తేవాలని కోరారు. రబీ సీజనుకు ముందు పచ్చిరొట్ట వేయాలని, దీనివల్ల ఎరువుల వాడకం తగ్గుతుందని సూచించారు. అర్హులందరికీ వైఎస్ఆర్ బీమా వర్తింపజేయాలని చెప్పారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. సేవలను విస్తృతం చేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని కలెక్టర్ సూచించారు.

విద్యార్థి ఉన్నత లక్ష్యాలే ప్రభుత్వ ధ్యేయం

జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విశాలాంధ్ర-గుర్ల: విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకు గాను ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి సంకల్పంతో ఉన్నారని చెప్పారు. నాడు నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి వంటి పథకాలు చేపట్టానన్నారు. రూ.81 లక్షలతో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జడ్పిటిసి శీర అప్పల నాయుడు, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ తిరుపతి రావు, నాయకులు చిన్నారావు, ప్రసాదు, ఈశ్వరరావు, మధు, విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్, ఎంపీడీవో కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

పాముకాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జాకేరు గ్రామానికి చెందిన మట్టా బాబూజి(35) గురువారం పాము కాటుకు గురై మృతి చెందాడు. జాకేరు-కరకవలసగ్రామాల మధ్యలో గల వరి చేలను కల్లంలోకి మోసే క్రమంలో ఆ చేనులో పొంచి ఉన్న పాము కాటు వేయడంతో బాబూజి స్పృహ తప్పి పడిపోగా యుద్ధ ప్రాతిపదికన 108 అంబులెన్స్ లో ఎస్ కోటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలో మృతి చెంచాడు. మృతుడు బాబూజికి తల్లిదండ్రులు అబద్ధం, సత్యం, భార్య లక్ష్మి, పిల్లలు శ్రీను, శిరీష ఉండగా ఒక్కగానొక్క కుమారుడు పాము కాటుకు మృతిచెందడంతో తల్లిదండ్రులు భోరున విలపిస్తున్నారు.

ఇదేం ఖర్మ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మెంటాడ: మండలకేంద్రమైన మెంటాడ దేశంపార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో శుక్ర, శనివారాలలో ఇదేం కర్మ,మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు బొబ్బిలి, గజపతినగరం జరిగే కార్యక్రమం నకు గ్రామాలనుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు విచ్చేసి విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం, రెడ్డి రాజగోపాల్,పిల్లి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



విశాలాంధ్ర-విజయనగరంటౌన్: సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో భారతీయ గణిత శాస్త్రవేత్త,మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా "జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలలో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు క్విజ్ పోటీలు,రెండవ రోజు నిత్య జీవితంలో గణితశాస్త్రం అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పోటీలు,మూడవ రోజు గురువారం "రామానుజన్ వర్క్" అనే అంశం పై పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించడమైనది.ఈ పోటీలలో విద్యార్థులంతా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి ప్రొఫెసర్ లక్ష్మినారాయణ సదాశివుని చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా వచ్చిన ప్రొఫెసర్ లక్ష్మినారాయణ మాట్లాడు తూ గణితశాస్త్రము లో ప్రాధమిక అంశాలను బాగా అవగాహన చేసుకోవాలని, మెడికల్ సైన్సెస్ లో గణితశాస్త్ర అనువర్తనాలు చాలా కలవని అన్నారు.కళాశాల డైరెక్టర్ డా.యం. శశిభూషణరావు మాట్లాడుతూ రామానుజన్ జీవితం నుండి మనం నేర్చుకోవ లసిన పాఠాలు చాలా కలవని అన్నారు.ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టు లో గణితశాస్త్రం ఉపయోగం చాలా కలదని, అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టం పై అవగాహన అవసరం

జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : భారతదేశంలో వినియోగదారుల చట్టానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయని, అటువంటి గొప్ప చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షులు భీశెట్టి బాబ్జి తెలిపారు. డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వినియోగదారుల చైతన్య సదస్సును జిల్లా పౌర వేదిక ఆధ్వర్యంలో గురువారం కొత్త అగ్రహారం బెస్ట్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సదస్సులో పాల్గొన్న భీశెట్టి మాట్లాడు తూ వస్తు వినియోగం విస్తృతంగా పెరుగుతున్న మన దేశంలో అదే స్థాయిలో ఊహించని మోసాలు జరుగుతున్నాయని,వినియోగదారులు చైతన్య వంతులు కాకపోతే తీవ్రంగా నష్టపోతారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మూడంచెల స్థాయిలో వినియోగదారుల కోర్టులు ప్రవేశ పెట్టిందని, 1986లో చట్టం వచ్చినప్పటికీ అనుకున్న స్థాయిలో ప్రజలకు చేరువ కాలేదని, దీని వెనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత ఉందని,జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో వినియోగదారుల సంఘాలు ప్రజలు తో కలిసి పని చెయ్యవలసిన అవసరం ఉందని, 2020 సంవత్సరం పార్లమెంట్ లో వినియోగదారుల చట్టానికి కొన్ని సవరణలు తీసుకు వచ్చినా నేటికీ ప్రజలకు సవరణలు తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఆన్లైన్ వ్యాపారంలో వినియోగదారుల మోసాలకు అంతు లేదని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన దృష్టి పెట్టాలని కోరారు.వినియోగదారుల చట్టం యువత పాత్ర అనే అంశంపై మాట్లాడిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు.ఈ సమావేశంలో పౌర వేదిక ప్రతినిధులు జ్యోతి, సరస్వతి, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొమ్మి శ్రీనివాసరావు, వైస్ చైర్ పర్సన్ గా తెంటు పార్వతి, తో పాటు మరో 19 మంది కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు లు పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ అవకాశాన్ని చైర్మన్, వైస్ చైర్ పర్సన్, డైరెక్టర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని గత ప్రభుత్వ పాలనలో రైతులు కాని వారు మార్కెట్ కమిటీ లో పదవులు కట్టబెడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకే పదవులు అప్పగించారని అన్నారు. బొబ్బిలి పట్టణంలో త్రాగునీటి కోసం 94 కోట్ల రూపాయలతో తాగునీరు ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని అన్నారు. తోటపల్లి ప్రాజెక్టు పనుల కోసం 112 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని త్వరలో పనులు ప్రారంభిస్తారని అన్నారు.ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ 2013లో మాజీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు బలిజిపేట రోడ్ల విస్తరణ కోసం నిధులు మంజూరు చేస్తే గత పాలకులు నిర్లక్ష్యం వల్ల 40 శాతం కూడా పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంబంగి వేణు గోపాల నాయుడు, మండల అధ్యక్షులు శంబంగి లక్ష్మీ వేణుగోపాల్ నాయుడు, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఇంటి పార్వతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, జడ్పిటిసి సభ్యులు సంకిలి శాంతా కుమారి, మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు, మాజీ ఎంపీపీ తమ్మి రెడ్డి దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యలో విప్లవాత్మను మార్పులు తెచ్చారు సీఎం జగన్

విశాలాంధ్ర-గంట్యాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా ప్రగతికి పెద్దపేట వేసి విద్య లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు గురువారం రామవరం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రభుత్వం ఉచితంగా అందజేసిన ట్యాబులను 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము చేపట్టిన విధంగా విద్యలో అత్యంత విలువైన సంస్కరణలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పీరు బండి హైమావతి జిల్లా ఎస్ఎస్సి అధ్యక్షులు జైహింద్ కుమార్ ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు జడ్పిటిసి నరసింహమూర్తి వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణ మూర్తి రాజు కే కొండలరావుసర్వ శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అప్పలస్వామి నాయుడు డిప్యూటీ డీఈవోవాసుదేవరావు ఇన్చార్జి తాసిల్దార్ స్వర్ణకుమార్ ఎంఈఓ విజయలక్ష్మి హెచ్ఎం శ్రీనివాసరావు వైసిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-డెంకాడ: విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడుకు నాతవలస టోల్ గేట్ దగ్గర పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు సహా పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబునాయుడును స్వాగ తించి నవారిలో టిడిపినాయకులు కిమిడి కళా వెంకట్రావు, కిమిడి నాగార్జున, కెఎ నాయుడు,కోళ్ల లలితకుమారి, భంజ్‌దేవ్, సంధ్యారాణి తదితరులున్నారు. భోగాపురం మాజీఎంపిపి కర్రోతు బంగార్రాజు గజమాలతో అధినేతకు స్వాగతం పలికారు.నెల్లిమర్ల నియోజక ఇన్‌ఛార్జ్, మాజీమంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు సూచనతలో, డెంకాడ మాజీఎంపిపి కందిచంద్ర శేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వేదికనుఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయుడును స్వాగతించిన వారిలో ఐవిపి రాజు, పతివాడనారాయణ, పతివాడ తమ్మునాయుడు,పతివాడ అప్పలనాయుడు తదితరులున్నారు.

కంకణాల శీను మృతికి కారణమైన ఎక్సైజ్ సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మండలం ఎం.కొత్తవలస గ్రామా నికి చెందిన కంకణాల శ్రీను బుధవారం రాత్రి మద్యం సేసాలతో పట్టుబడిన సంఘటనలో ఎక్సైజ్ సిబ్బందికి ఆయనకు జరిగిన ఘర్షణలో మృతి చెందిన విషయం విధితమే. శ్రీనుమృతి పై సిపిఐ జిల్లా కార్యదర్శి రమణ గురువారం పత్రికా ప్రకటన ద్వారా ఆయన మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని ఎక్సైజ్ సిబ్బంది ఆయనపై దాడి చేయడం వల్లే మృతిచెందారని అనుమానాలు ఉన్నా యని అన్నారు. అందువల్ల శ్రీను మృతికి కారకులైన ఎక్సైజ్ సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అలాగే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రమణ డిమాండ్ చేశారు. శీను కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నష్టపరి హారం చెల్లించాలని లేదంటే తాము పార్టీ పరంగా ప్రత్యక్ష ఆందోళన లకు దిగుతామని హెచ్చరించారు. త్వరలోనే శీను కుటుంబాన్ని పరామర్శిస్తామని అన్నారు

రైతు భరోసా కేంద్రాన్ని ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురు వారం కూసుమూరు రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేసిన ఎంపీడీఓ ఎస్. రామకృష్ణ ఈ సందర్భంగా సిబ్బందితోను, వాలంటీర్ల కు ఈ-క్రాప్ చేసిన రైతుల వద్దనుండి పంటను కొనుగోలు చేసి సేకరించిన దాన్యం మిలర్లకు చేరినంత వరకు రైతునకు అందుబాటులో వుండి రైతు నష్టపోకుండా చూడాలని ఆదేశించారు.

వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదు : టీడీపీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: వైసీపి ప్రభుత్వం లో మహిళలపై రోజురోజుకీ అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని టీడీపి మహిళా విభాగం నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని ఆక్షేపించారు ఈ మేరకు ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని కేంద్రమంత్రి స్వయంగా లోకసభలో చెప్పిన విషయాన్ని ఉటంకిస్తూ ,,వైసీపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు .2018 తో పోలిస్తే 2021 నాటికి అత్యాచారాలు 22 శాతం ,దాడులు 15 శాతం ఆత్మ గౌరవానికి భంగం కల్గించిన కేసులు 31 శాతం మేర పెరిగాయన్నారు . మూడు సంవత్సరాలలో నాలుగు వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే ప్రభుత్వ పని తీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని ,గూండా లకు, రౌడీలకు పదవులు ఇస్తే పరిస్థితి ఇలా ఉంటుందో కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని విమర్శించారు . కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు .

జనవరి 12న వాజీ రంగోలీ పోటీలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: తెలుగు వారి సంస్కృతిలో ముగ్గు ఒక భాగం అని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. గురువారం భగవాన్ నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వాజీ రంగోలి పోటీల వాల్‌పోస్టర్లను శ్రావణి ఆవిష్కరించి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆడవారికి ఎంతో ఇష్టమైన ముగ్గులకు సంబంధించి ప్రతీ ఏటా రంగోలి పేరుతో వాజీ ఛానల్ పోటీలను నిర్వహిస్తోందని, గత 26 ఏళ్లుగా వాజీ ఛానెల్ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందచేయడమే లక్ష్యంగా సంక్రాంతి పండుగకు ముందుగా రంగోలీ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ఏడాది జనవరి 12 వ తేదీన విజయనగరం ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగే వాజీ రంగోలీ పోటీలలో మహిళలు,బాలికలు పాల్గొని విలువైన బహుమతులు గెలుపొందాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వాజీ ప్రతినిధులు సముద్రాల గురుప్రసాద్, సూరంపూడి రమేష్, కె ఆర్ కె రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 853 కొత్త రైస్ కార్డులు మంజూరు

జిల్లా పౌరరఫరాల అధికారి మూర్తి

విశాలాంధ్ర-పార్వతీపురం: గత ఆరు నెలలుగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారు లలోఅర్హులైన 853మందికి కొత్త రైస్ కార్డులు మంజూరైనట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి కేఎల్ఎన్ మూర్తి చెప్పారు. గురువారం ఆయనవిలేకరులతో మాట్లడుతూ వీరంద`రికీ జనవరి నుంచి బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కొత్త రైస్ కార్డులు పొందినవారు అర్హులని చెప్పారు. అదేవిధంగా సిక్స్ స్టెప్ గూర్చి కూడా గ్రామ రెవెన్యూ అధికారులకు సంప్రదించాలని తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లాలోని 60 సార్టెక్స్ మిల్లులు ఇంతవరకు 40కోట్ల రూపాయలు బ్యాంకు గ్యారంటీలు చెల్లించగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతున్నట్లు చెప్పారు.జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 1.91లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యంగా చేసుకుని జిల్లా అధికారుల యంత్రాగం నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.ఇంతవరకు 36వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని మిల్లర్లు 50కోట్ల రూపాయలు బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తే 1: 3లేదా1:4 ఇచ్చే అవకాశం ఉందన్నారు. అందరి సహకారంతో రైతులకు ఎటు వంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుందని తెలిపారు. చెల్లింపులు కూడా సకాలంలో రైతులకు అందుతున్నట్లు చెప్పారు. రైతులకు మిల్లర్లకు సంబంధం లేకుండారైతు భరోసా కేంద్రాల ద్వారా ట్రక్ షీట్లు కొట్టి ధాన్యం రవాణా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం నిరంతరం ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

పిల్లలకు పెట్టిన భోజీ విషయంలో రాజు పెడితే సహించం డీఈవో

విశాలాంధ్ర-కొమరాడ: మండలంలో రాజ్యలక్ష్మి పురం గ్రామంలో మండల పరిషత్ ఉన్నంత పాఠశాలలో గురువారం ఆయన అసత్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా డీఈవో ఎస్‌డివి రమణ మాట్లాడుతూ పిల్లలకి పెట్టిన భోజనం విష యంలో ప్రతిరోజు మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుందో అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారులకు రుణాలు మంజూరు చేయాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారులకు ఋణాలు మంజూరు చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి గురు వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గిరిజనులకు ఆర్. ఓ.ఎఫ్.ఆర్ పట్టాలను జారీ చేయడం జరిగిందని అయితే బ్యాంకు రుణాలు పొందడంలో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని వివరించారు. బ్యాంకులకు స్పష్టమైన నిబంధనలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గృహ నిర్మాణం, విద్యా, వైద్య అంశాల పట్ల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నెలలో మూడు వందల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయని, హై రిస్క్ కేసుల ను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్ర`మాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీ కేసులను వారం ముందుగానే ఆసుపత్రిలో చేర్చాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా ఉద్యాన అధికారి కె.యస్.ఎన్ రెడ్డి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి ఎల్. అశోక్ కుమార్, ఏపిఎంఐపి పిడి ఎల్. శ్రీనివాస రావు, సర్వే ఇన్స్పెక్టర్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మూడోలైన్ బాధితులకు న్యాయం చేయాలి

ఆర్డీవోను కోరిన జనసేన పార్టీ నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ సమీప కొత్తవలస రైల్వే మూడోలైన్ బాధితు లకు న్యాయం చేయాలని పార్వతీపురం రెవెన్యూ డివిజన్ అధికారి కే.హేమలతను జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం జనసేన పార్టీ నాయకులు చందక అనిల్‌కుమార్, రెడ్డి కరుణ, వంగల దాలి నాయుడు, నెయ్యుగాపుల సురేష్, రాజాన రాంబాబు, రాగోలు దుర్గాప్రసాద్, తదితరులు ఆర్డీవోను కలిసి పార్వతీపురం పట్టణంలోని కొత్తవలస కు చెందిన రైల్వే మూడోలైను ఏర్పాటులో ఇల్లు కోల్పోయిన బాధితుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులందరూ పేద, దినసరి కూలీలని ప్రభుత్వపరంగా వారికి న్యాయం చేయాలని కోరారు. ఇల్లు, ఇళ్ల స్థలాలతో పాటు రైల్వేలైన్ కోసం తీసుకుంటున్న ఇంటి స్థలానికి ప్రస్తుత ధర ప్రకారం ధర చెల్లించాలన్నారు. ఆర్డీవో హేమలత మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తాము బాధితులకు న్యాయం చేస్తామని, వారు కోరిన మొత్తానికి దగ్గరలో ఇచ్చేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

సి.సి రోడ్డు శంకుస్థాపన

విశాలాంధ్ర-భామిని: గడప గడప నిధులు మంజూరు తో సి.సి.రోడ్ నిర్మాణం కు శంకుస్థాపన. మనీగ పంచాయతీ పరిధిలో బుర్జుగూడ గ్రామంలో 4 లక్షల నిధులతో సి.సి రోడ్డు నిర్మాణం కు గురువారం సర్పంచ్ కొండగొరి మంగ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 /11/22 న గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి విన్నవించగ 4 లక్షల రూపాయల నిధులు మంజూరు తో పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.పంచాయతీ కార్యదర్శి చిన్నబాబు, ఇంజినీర్ అసిటెంట్ సాయి, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంట జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో గణిత వేదాంత శ్రీనివాస రామానుజన్ విగ్రహం ఏర్పాటుచేశారు ఈ సందర్భంగా పాఠశాలలో చిరు ఉద్యోగిగా పని చేస్తున్న పంచాది కృష్ణారావు వారి తల్లిదండ్రులు చలపతిరావు మాలతి జ్ఞాపకార్థం లక్ష రూపాయలు వ్యయంతో శ్రీ రామానుజన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యా యులు పంచాయతీ కృష్ణారావు ఔదార్యం చాలా గొప్పదని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గొప్ప పని చేసేందుకు హెూదా ముఖ్యము కాదని మనసు ముఖ్యమని కృష్ణాజీరావును కొనియాడారు కార్యక్రమంలో పాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు. ..

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పౌరసన్మానం

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వి. కళావతి, ఎమ్మెల్సీ పి. విక్రాంత్‌లకు ఘనమైన పౌరసన్మానం చేస్తున్నట్లు, పౌరసన్మానం నిర్వహకులు తెలిపారు. ఈ కార్యరకమం స్థానిక శ్రీకోదుర్గమ్మ సన్నిధానంలో ఉన్న కళ్యాణమండపంలో అతిరథ మహా రథుల సమక్షంలో సత్కరిస్తున్న నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరు ఆధ్వర్యంలో పాలకొండ నియోజకవర్గంతోపాటు పట్టణ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం నగర పంచాయతీ పాలకవర్గం, ఇతర వైసీపీ అగ్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్ ను అభినందించిన అధికారులు

విశాలాంధ్ర బెలగాం: సంయుక్త కార్యదర్శి హెూదాకు ఉద్యోగ ఉన్నతి పొందిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు జిల్లా అధికారుల సంఘం, రెవెన్యూ సంఘం గురువారం ఘనంగా అభినందనలు తెలియజేసింది. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారుల సంఘం, రెవెన్యూ సంఘం పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందనలు తెలియజేసింది. మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని, పదవీకాలంలో మంచి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అందరి అభిమానాలతో మంచి సేవలు అందించుటకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించడంలో ఒక అడుగు ముందు ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాథ రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా ఉద్యాన అధికారి కె.యస్.ఎన్ రెడ్డి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి ఎల్. అశోక్ కుమార్, ఏపిఎంఐపి పిడి ఎల్. శ్రీనివాస రావు, ప్రణాళిక అధికారి పి. వీర రాజు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి గొల్ల వరహాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి ఆర్. ఉమా మహేశ్వర రావు, పర్యవేక్షకులు శ్రీరామ మూర్తి, మౌళి తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయపేట గ్రామంలో ఇటీవల కాలువాల్లో తీసిన చెత్తాచెదారాన్ని, ఆపారిశుధ్య నిల్వలలను ట్రాక్టర్లలో ఎత్తివేసి చెత్త సంపద కేంద్రానికి తరలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యతగా భావించాలని సర్పంచ్ చింతాడ కృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మురళి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు జియ్యమ్మ వలస మండల తహాశీలదార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ రైతులు ధాన్యం తయారు చేసి వారం రోజులు దాటుతున్న అమ్ముకోలేని పరిస్థితి మండలంలో ఉందని అన్నారు సిఖబడి గ్రామానికి చెందిన ఎర్ర సత్యనారాయణ అనే రైతు గత వారం రోజులుగా నూర్పు చేసి కళ్ళంలో ధాన్యం నిలవ ఉంచి నప్పటికీ లారీలు లేక రవాణా సౌకర్యం రైతుల సమకూర్చుకోవాలని అధి కారులు చెప్పడం అన్యాయమన్నారు. రైతులు ప్రైవేట్ దళారులకు 84 కేజీల ధాన్యం బస్తా కేవలం 1400 రూపాయలకి, 1450 రూపాయలకి అమ్ముకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని వీటిని వెంటనే జిల్లా అధికారుల అరికట్టాలని డిమాండ్ చేశారు. జాంబ్లింగ్ విధానం వలన ఒక బస్తా దాన్యానికి 100 రూపాయల నుంచి 200ల వరకు నష్టపోవాల్సివస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోరంగి సీతారాం దంగబద్ర సర్పంచ్ జోగి భుజంగ నాయుడు, జోగుల దుమ్మా మాజీ సర్పంచ్ సివ్వాల తవి టి నాయుడు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు

విద్యార్థులకు సృజనాత్మక విద్యను అందించాలి

గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ చంద్రావతి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: విద్యార్థులకు సృజనాత్మక విద్యను అందించాలని గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ బలగ చంద్రావతి అన్నారు. గురువారం గరుగుబిల్లి లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ చంద్రావతి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని 10వ తరగతి లో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు ప్రభుత్వం సూచించే విధంగా మెనూ విద్యార్థులకు అందించాలని తెలిపారు. విద్యార్థులు ఉండే గదులు తరగతులు పరిసర ప్రాంతాలు మరుగుదొడ్లు స్నానపు గదులు అన్ని పరిశుభ్రతంగా ఉండేటట్లు చూడాలన్నారు విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ అన్నారు విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యం ఉన్నట్లయితే తక్షణమే అందించాలని సూచించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీదేవి వైస్ ప్రిన్సిపల్ కెరామలక్ష్మి లైబ్రేరియన్ రత్నాలమ్మ సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



PARVATHIPURAM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

S.No.	NIT .No.	No. of works	Total Estimate Amount
1.	Tender No.15/2022-23 (15th FC Grant, 14th FC Grant and General Fund)	22 Works	Rs.85.65 Lakhs
	Total	22 Works	Rs.85.65 Lakhs

For further details visit : For all details visit site www.apeprocurement.gov.in

Sd/- J. Rama Appalanaidu, Commissioner, Parvathipuram Municipality

మద్యం సీసాలతో పట్టుబడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గజపతినగరం: మద్యం సీసాలతో పట్టుబడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాలవలస గ్రామంలో గల మద్యం షాపు వద్ద బుధవారం రాత్రి జరిగింది. మండలంలోని ఎం కొత్తవలస గ్రామానికి చెందిన కంకణాల శ్రీను 45 గజపతినగరం నుండి స్వగ్రామం ఎం కొత్తవలస వెళుతుండగా లింగాలవలస గ్రామం వద్ద గల ప్రభుత్వ మద్యం షాపులో మద్యం సీసాలు కొనుగోలు చేశాడు. అనంతరం ఆయన శ్రీను వదిన బైకుపై వెళ్తుండగా ఎక్సైజ్ సిబ్బంది అడ్డగించి సీసాలను స్వాధీనం చేసుకోవడంతో ఘర్షణ జరిగింది. కొద్దిసేపటి తర్వాత శ్రీను కుప్పకూలి పడిపోయారు. స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో ఎస్పై అప్పారావు 108 వాహనానికి సమాచారం ఇచ్చి గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎక్సైజ్ సిబ్బంది కొట్టారని కాలుతో తన్నడం వల్ల చనిపోయినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున గజపతినగరం లోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. గజపతినగరం సిఐ అప్పలనాయుడు ఎక్సైజ్ డిసి శైలజ రాణి సిఐ విజయలక్ష్మి అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిఐ అప్పలనాయుడు హామీ ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనుకు భార్య ముగ్గురు పిల్లలు కలరు కుటుంబ పెద్ద కోల్పోవడం వల్ల వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

సమగ్ర భూసర్వేకు రైతులు సహకరించాలి

డీసీసీబీ చైర్మన్ చిన రాము నాయుడు

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర భూసర్వేకు రైతులు సహకరించాలని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు సూచించారు.మండలంలోని నీలకంఠ రాజపురం రెవెన్యూలో శుక్రవారం నుంచి జరగనున్న సమగ్ర భూసర్వేకు సంబంధించి గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూలో సుమారు 373ఎకరాల భూమికి సంబంధించి జరపనున్నసర్వేకు రైతులు సహకరించాలన్నారు . ఇందుకు సంబంధించి రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు, ఇతరత్రా వివరాలుతో కూడిన పత్రాలు కలిగి ఉంటే సర్వే అధికారులకు చూపాలన్నారు . ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్, పి ఏ సి ఎస్ అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ గొటి వాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లినాయుడు,మిల్క్ సొసైటీ అధ్యక్షులు పోతల వెంకటరమణ, చినగుడిపాల సర్పంచ్ రాము నాయుడు, రైతులుపాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని ముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుడివాడ శ్రీదేవి ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులు గణితం కు సంబంధించిన వివిధ రకాల ప్రాజెక్టులు సంఖ్యా భావన, త్రికోణమితి, గణితముకు సంబంధించిన చార్టులు, గణిత నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ గణిత నమూనాలు తయారుచేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎస్ భవాని, ఆర్ శ్రీనివాసరావు, ఎల్ పార్వతి, గణపతి, లక్ష్మణరావు, సూర్యకాంతం, సి అర్ పి మాత శేషుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పిల్లలకు అభినందనలు

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక పట్టణంలో ఉన్న ఒమెన్ & చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ లో ఉన్న దివ్యాంగ పిల్లలను అభినందించేందుకు విజ యనగరం నుంచి బ్రహ్మకుమారీస్ అన్నపూర్ణ అక్కయ్య మరియు గరివిడి లతక్కయ్య ఫేకర్ సీఈవో ఎం ఎస్ఎస్ శర్మ గ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జి.రామకృష్ణ వీరంతా కలిసి దివ్యాంగ పిల్లలను అభినందించారు. వీరంతా గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో బ్రహ్మకుమారీస్ సంస్థ లో డాన్స్ చేసిన దివ్యాంగా పిల్లలు ని అభినందనలు తెలియజేయడానికి వచ్చారు ఇందులో సిబ్బందికి అభినందనలు తెలియజేసారు. పిల్లలందరికి దుప్పట్లు స్వీట్స్ పంచారు.

ఘనంగా కంది కొత్త పండుగ

విశాలాంధ్ర-భామిని: తివ్వకొండ గ్రామాల్లో ఘనంగా కంది కొత్త పండుగలు.భామిని మండలం ఎగువ ప్రాంతంలో ఆంధ్ర ఒడిశా సరిహద్దు మనిగ, పరిడి తివ్వ కొండ గ్రామాల్లో ఆదివాసీ జాతప్ గిరిజనులు సంస్కృతి సంప్రదాయాల నడుమ కంది కొత్త పండుగ నిర్వహించారు. ఏటా సంక్రాంతి పండుగకు ముందు పండించే పంటలు గ్రామ దేవతలు గొడ్డ లమ్మకు నైవేద్యం సమర్పించి వారు కుటుంబంలో తినడం ఆనవాయితీ , గురువారం ఆదివాసీ కుటుంబాల వారంతా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి దేవత మూర్తి ప్రతిమను డప్పు వాయిద్యాల నడుమ ఆట పాటలతో సందడి గడిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండగొర్రీ మంగ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వి.తారకరామారావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో మధ్యాహ్నం 2.45 గంటలకు జరిగే ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గణిత దినోత్సవ వేడుకలను హెచ్ఎం అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు గణిత దినోత్సవ విశిష్టతను గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వివరించారు. గణితశాస్త్ర అభివృద్ధి చేయడంలో శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని వివరించారు. ఈసందర్భంగా పాఠశాల గోడపై పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు వై.రాము వేసిన శ్రీనివాసరామానుజన్ చిత్ర పటాన్ని చూసి ఉపాధ్యాయులు అందరూ వీక్షించి అభినందించారు. అలాగే గణిత ఆకారాలు, మేథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మవరం పాఠశాలలో గణిత దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ ఎం బి లక్ష్మీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులు, గణిత నమూనాలను ప్రదర్శించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన "సున్నా" అంకె గూర్చి లఘు నాటిక విద్యార్థులను ఎంతగానో అలరించింది. విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలలో ఉత్తమ నమూనాలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.లక్ష్మి, పీఎంసీ చైర్మన్ తగరంపూడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర-విజయనగరం: న్యాయస్థానాల్లో వివిధ పోస్టుల భర్తీ నిమిత్తం, ప్రస్తుతం జరుగుతున్న రాతపరీక్షలకు, అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీ ప్రక్రియ అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, అభ్యర్థులకు సూచించారు. స్టెనో, టైపిస్టు, డ్రైవర్ పోస్టులకు ఆన్‌లైన్ పరీక్షతోపాటుగా, స్కిల్ టెస్టు కూడా జరుగుతుందని తెలిపారు. ఇతర పోస్టులు మాత్రం కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ టెస్టు ద్వారా భర్తీ అవుతాయని తెలిపారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, తమ హాల్ టిక్కెట్‌తో పాటు, హాల్ టిక్కెట్లో పేర్కొన్న గుర్తింపు కార్డును కూడా తీసుకురావాలని న్యాయమూర్తి సూచించారు.

సుస్థిర అభివృద్ధికి బాల్య వివాహాలు నిరోధించాలి

జిల్లా సమన్వయ అధికారి రామకృష్ణ

విశాలాంధ్ర-మెంటాడ: రాష్ట్ర సుస్థిర అభివృద్ధికి బాల్య వివాహాలను నిరోధిం చాలని జిల్లా సామాజిక, పరివర్తన సమా చార వ్యవస్థ (ఎస్బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆదేశాల మేరకు గురువారం మెంటాడ మండలంలోని పోరాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లింగ వివక్ష, బాల్య వివాహాల నిర్మూలన, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, రక్తహీనతను అధిగమించడం ఎలా పౌష్టికాహారం, మంచి అలవాట్లు, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధించాలంటే బాల్య వివాహాలు, రక్తహీనత వంటి వాటిని అరికట్టాలన్నారు. రాష్ట్రంలో బాల్యంలోనే గర్భందాల్చిన వారిలో 59శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతో మరణిస్తొన్నారని వివరించారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్యవివాహాలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాగా, అబ్బాయి, అమ్మాయిల మధ్య లింగ వివక్ష ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమ్మాయిల వివాహ కనీస వివాహ వయస్సు 21 ఏళ్లకు పెంపుదల చేస్తూ పార్లమెంట్ లో బిల్లును ప్రవేశ పెట్టిందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే అమ్మాయిలు 21 ఏళ్ల తరువాతనే వివాహం చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 నంబరునకు సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత రాకుండా కాపాడుకోవచ్చన్నారు.

సీఎం కప్ బ్యాడ్మింటన్ డబుల్స్ లో రాష్ట్రస్థాయిలో ప్రీతి, సుధాకల్యాణికి ద్వితీయ స్థానం

మంత్రి రోజా చే నగదు, షీల్డును అందుకున్న విజేతలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ లో జోన్-1 ఎస్.కోటకు చెందిన కొణదం ప్రీతి ద్వితీయ స్థానం సాధించి రూ.50 వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. డబుల్స్ లో ప్రీతి విశాఖకి చెందిన సుధా కల్యాణితో జతకట్టి ద్వితీయ స్థానం సాధించారని, పురుషుల డబుల్స్ లో ఎస్.దినేష్ కుమార్ (ఎస్.కోట), విశాఖకి చెందిన ఆదిత్యతో జతకట్టి తృతీయ స్థానంతో రూ.25 వేల నగదును దక్కించుకుని జోన్-1 బ్యాడ్మింటన్ లో విజయదుందుభి మ్రోగించారని ఈ పోటీలకు మేనేజరుగా వెళ్లిన ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు గురువారం సాయంత్రం తెలిపారు. ఈ పోటీలకు కోచ్ గా విజయనగరం డి.ఎస్.ఏ కోచ్ జి.శ్రీనివాసరావు వ్యవహరించారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా బాడ్మింటన్ అసోషియేషన్ చైర్మన్ కోలగట్ల వీరభద్ర స్వామి, గౌరవ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, చీఫ్ ప్యాట్రన్ బొత్స అప్పలనరసయ్య, అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఎమ్.కె.బి.శ్రీను, కార్యదర్శి వై.కుసుమ బచ్చన్, సహకార్యదర్శి నున్న సురేష్, కోశాధికారి ఎమ్.అశోక్ అభినందనలు తెలియజేశారు.

దళిత పులి పీవీ రావుకి ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ వాదుల పాలిట సింహస్వప్నం, దళిత పులి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీ రావుకి అంబేద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) విజయనగరం జిల్లా కమిటీ ఘన నివాళులు అర్పించింది. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక భవనం లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఏఐఎం సభ్యులు ఎస్సీల ఐక్యత కోసం పీవీ రావు చేసిన సేవలను, పోరాటాన్ని శ్లాఘించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమానికి పి.వి. రావు చేసిన సేవలను పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఎస్సీలందరూ కలిసే ఉండాలని పీవీ రావు చేసే ప్రయత్నంలో ఆయన తన ఉద్యోగాన్ని , ప్రాణాలను సైతం కోల్పోయారని గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలంతా ఐక్యంగా ఉండాలని, ఎస్సీలను వర్గీకరించి రాజకీయ లబ్ది పొందాలని యోచించే రాజకీయ పార్టీలను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో విజయనగరం జోనల్ ఇంచార్జి ఎం అప్పారావు, రాష్ట్ర నాయకులు బి.వి. రమణ, ప్రధాన కార్యదర్శి దాన రాంబాబు జిల్లా కో కన్వీనర్ దండాసి జగదీష్, లోపింటి రామనాథం, మామిడి రవిశంకర్, అర్బన్ కన్వీనర్ సొంఠ్యాన అప్పారావు, కొ-కన్వీనర్లు గుల్లపాటి మోహన్ కుమార్, మల్లవరపు రవి, నేతల చక్రవర్తి గారు, గుడివాడ శ్రీనివాస రావు, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెలగాన దేవదాసు, జిల్లా మాలమహానాడు నాయకులు గండిపిల్లి సింహాచలం, తెలుగు రాంబాబు, వి సూర్యనారాయణ, చందక నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో రింగు రోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠశాల లో గణిత దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ప్రభావతి దేవి, పాఠశాల కో-ఆర్డినేటర్ దమయంతి, హైస్కూల్ జోనల్ కో-ఆర్డినేటర్ రాజేష్ విచ్చేసారు ప్రముఖ పెద్దలందరూ కలిసి శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటంనకు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గణిత దినోత్సవం జరుపుటకు గల కారణంను విద్యార్థులకు సవివరంగా వివరించారు. విద్యార్థులు చేసిన గణిత నమూనాలను ప్రదర్శింపజేసారు. విద్యార్థులు గణితంనకు సంబంధించిన కొన్ని నృత్యాలు చేశారు .

రవీంద్రభారతి పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో భగవాన్ నగర్ వద్ద ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి డి ఐ బంగారు బాబు నివాళులర్పించారు అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. గణిత ఆవశ్యకత, ఉపయోగాలను ఉపాధ్యాయురాలు టి శైలజ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీహరి, డీన్ సంతోష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు

విశాలాంధ్ర -డెంకాడ: మహిళలందరూ హార్దికంగా స్వశక్తి తోటి ఎదగాలని మండల ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు గురువారం మండలంలోని అక్కివరం గ్రామంలో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు అధ్యక్షతన దేవాలయాల్లో ఉపయోగించే పుష్పలతో ఆగరాబత్తి, దూప్ స్టిక్ తయారీ పెకింగ్ విధానం పై మహిళా సంఘ సభ్యులు కు శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిపి వైస్ ఎంపిపి, సర్పంచ్ పిఏసిఎస్ చైర్మన్, చిక్కాలా జనార్దన్, బంగారాజు పేట సర్పంచ్, విజయనగరం రాజ్ కుమార్, ట్రైనర్ ఎస్ఆర్ఓసివోసంస్థ సుప్రజ్, మండలం సిబ్బంది పాల్గొన్నారు.

మండల శాఖ జర్నలిస్టుల డిమాండ్

విశాలాంధ్ర-మెంటాడ: స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్టుల ఫెడరేషన్ ఆదేశాల మేరకు గురువారం మండల శాఖ విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు,హెల్త్ కార్డులు,ఇళ్లస్థలాలు, జర్నలిస్టులపై దాడులు మొదలగు అంశాలపై చర్చించడం జరిగింది. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పెడరేషన్ ద్వారా కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు వంటి కొనియాడారు.అలాగే భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక గూర్చి చర్చించారు. కార్యక్రమంలో గంద్రేటి సత్యం,శివ, ఈశ్వరరావు,యు సత్యం, కొరిపిల్లి శ్రీనివాసరావు,జయబాబు,సురేష్,పి సత్యనారాయణ, బి జగదీష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫోర్ట్ సిటీ పాఠశాలలో రామానుజన్ వారోత్సవాలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : పట్టణంలో ఉన్న ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఈనెల 16 నుండి 22 వరకు రామానుజన్ పుట్టినరోజు పురస్కరించుకొని గణిత వారోత్సవాలను పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, గణిత విషయానికి సంబంధించిన వకృత్వ, వ్యాచరచన పోటీలు, గణితముకును సంబంధించిన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్(శివ) మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ యొక్క చరిత్రను వివరించారు. ప్రతి విద్యార్థి గణితం అంటే భయప డకుండా సులువైన పద్ధతుల ద్వారా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంటి ప్రిన్సిపాల్ గిరిజరాణి డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ అకాడమిక్ అడ్వైజర్ రోయినా ఖాన్ గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

విశాలాంధ్ర -వేపాడ : మండల కేంద్రం వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లో గురువారం గణిత పితామహుడు రామానుజన్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్క రించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ ఎస్ వల్లి గణిత ఉపాధ్యాయులు కె.వి .ఎస్ రవి కుమార్, కాకర అప్పలరాజు ల సారధ్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసే గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు ప్రాజెక్ట్ తయారీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు వల్లి మాట్లాడుతూ గణితంలో రాణించే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. రామానుజన్ ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి గణితంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాలలో జరిగిన ప్రాజెక్టుల ప్రదర్శనకు ప్రాథమిక పాఠశాల లు మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ వచ్చి తిలకించారు.

ఇనుగంటి రాకేష్ శర్మ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

చంద్రబాబు సమక్షంలో టిడిపి లో చేరిక

విశాలాంధ్ర-పూసపాటిరేగ: నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటి రేగ మండలం గుంపాం పంచాయితీకి 24 ఏళ్ళు సర్పంచులుగా ప్రజాసేవలో ఇనుగంటి రాకేష్ శర్మ కుటుంభం. ఉత్తరాంధ్ర రాజకీయయోధుడు బొత్స సత్యనారాయణ కుటుంబానికి ముఖ్యుడు గా గుర్తింపు. ఉత్తరాంధ్ర లో బ్రాహ్మణ జాతిని ఏకం చేయటానికి విశేష కృషి వైసీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక పాత్ర పోషించారు.వైసీపీ సామాజిక న్యాయం కోటాలో బ్రాహ్మణులను విస్మరించిన సీఎం జగన్.పార్టీ సిద్ధాంత కర్త సోమయాజులు మరణం బ్రాహ్మణ జాతికి తీరని లోటు తదుపరి భవిష్యత్తు కార్యాచరణ మా బ్రాహ్మణ సంఘాల నాయకులు మరియు ముఖ్య అనుచరులతో కలసి మాట్లాడి మీడియా కు తెలియ జేస్తాను అధికారంలోకి రాగానే బ్రాహ్మణ కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయిస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన సీఎం జగన్ బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యులకు నామినేటెడ్ పోస్టులలో మొండిచేయి ఇనుగంటి రాకేశ్ శర్మ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాను,మరియు వైఎస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం నుండి పార్టీ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేశాను రాజకీయాలలో మాలాంటి బ్రాహ్మణా సామాజిక వర్గం నుండి వచ్చిన వారు కోరుకునేది కేవలం ఆ పార్టీ లో కానీ ప్రభుత్వం లో కానీ సముచిత స్థానం,గౌరవం ఈ రెండు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మాకు లేకపోవటం వీటి అన్నిటికన్నా కుల వివక్ష చూపడం చాలా బాధాకరం,అయినప్పటికీ పార్టీ కోసం 10 సవంత్సరాలు గా పని చేశాను ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుండి ఇప్పటి వరకు పార్టీ అభివృద్ధి కోసం నాకు అవకాశం వున్నంత వరకు పార్టీ బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తున్నా సరే పార్టీలో వున్న కొందరు ప్రజాప్రతినిధులు నాయకులు నన్ను నా కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు,వీటి అన్నిటినీ పార్టీ పెద్దలు కు తెలియజేసిన ఎటువంటి మార్పు రాలేదు పార్టీలో 2014 ఎలక్షన్ లో అప్పటి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెనుమత్స సాంబశివరాజు గారి ఆధ్వర్యంలో ఇప్పుడు అనగా 2019 ఎలక్షన్ లో బ్రాహ్మణ సామాజిక వర్గం తరుపున అన్ని నియోజక వర్గాలలో విస్తృతంగా ప్రచారం చేసి మా సామాజిక వర్గం ఓట్లు అత్యధిక శాతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పడేవిధం గా మా వంతు ప్రయత్నం చెయటం జరిగింది కానీ ఇప్పుడూ మా బ్రాహ్మణ జాతి ని హిందూ ధర్మాన్ని టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో ఉన్న సుమారుగా 15 వేల కు పైగా దేవాలయాలు లోనే ఫిక్స్ డిపాజిట్లు రద్దుచేసి సిజిఎఫ్ ఖాతాలో బదలాయించాలన తీరు, బ్రాహ్మణులు పై జరుగుతున్న అన్యాయము, దేవాలయాలపై జరుగుతున్న దాడులు, రాష్ట్రంలో జరుగుతున్న దేవాలయాలపై దాడులు జరిగితే ఇంతవరకు నిందితులను శిక్షించకపోవడం శోచనీయం, అర్చకులకు ఇవ్వవలసిన కనీస గౌరవ వేతనం బకాయిలను వెంటనే చెల్లించ లేకపోవటం ,బ్రాహ్మణ కార్పోరేషన్ నిర్వీర్యం చేసిన తీరు మమ్మల్ని చాలా బాధ పెట్టింది మేము 2019 ఎలక్షన్ లో ప్రచారం బాగంగా బ్రాహ్మణ జాతి కి ఎన్నో హామీలు ఇవ్వటం జరిగింది హామీలు తిర్చకపోగా తిరిగి ఈ ప్రభుత్వంలో దాడులు జరగడం బాధాకరం మేము ఇ పార్టీ ప్రచారం లో బాగంగా పెద్దలు మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి గారు మరియు విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆదేశాల మేరకు ఈ ఉత్తరాంధ్ర జిల్లాల లో వున్న బ్రాహ్మణ సంఘాల నేతలు తో కలసి ఉమ్మడి 3జిల్లాలో ఎలక్షన్ లో ప్రచారం చేయటం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము ఎవరికి ఎటువంటి సహాయం చేయలేక పోయాను 2019 లో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం చాలా గనం గా నిర్వహణ చేశాం జిల్లా లో కూడా మా సామాజిక వర్గం తరుపున ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాము ఇవి అన్నీ గమనించిన జిల్లా పార్టీ పెద్దలు కనీసం మాకు గౌరవం కానీ సముచిత స్థానం కానీ ఇవ్వ కుండా కుల వివక్ష గురు చేస్తూ మాన సికం గా నన్ను మా కుటుంబాన్ని మనో వేదన కలిగెట్టుచేసారు నాలా మా బ్రాహ్మణ జాతి లో ఇంకా ఎవరకు జరగ కూడదు అనే ఉద్దేశయంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాను నన్ను నా కుటుంబాన్ని ఎంత గానో ఆదరించిన బొత్స కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో వైద్యం, విద్యాభివృద్ధికి సీఎం జగనన్న ఎనలేని ప్రాధాన్యత

ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం, విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం పంచాయితీ భర్తాపురం గ్రామంలో డా.వై.యస్.ఆర్ కంటి వెలుగు పథకం క్రింద అంధత్వ నివారణ లక్ష్యంగా శంకర్ కంటి ఆసుపత్రి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలను అభివృద్ధి చేసి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా విద్య, వైద్యాభివృద్ధిలో ఉత్తమంగా పనిచేస్తున్న రాష్ట్రాలకు ఇచ్చే అవార్డుల్లో ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, ఉప సర్పంచ్ కందేల రాము, వార్డు మెంబర్లు రామమోహన్, హరి, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ల రమణ, ఎం.పి.టి.సి బోదల దేముడు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, నాయకులు సుంకరి బుల్లి, శంకర్ కంటి ఆసుపత్రి ఫౌండేషన్ కు చెందిన వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-పాలకొండ: ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించారు. గురువారం భారత దేశం గర్వించదగ్గ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస్ రామానుజం అని కళాశాల (ప్రిన్సిపాల్ ఎస్. సత్యన్నారాయణ అన్నారు. గణితశాస్త్రంలో శ్రీనివాస్ రామానుజాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ, విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకొని ప్రథమ స్థానానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన జన్మదిన డిసెంబర్ 22 మనందరికీ పర్వదినం అని అన్నారు. భారత ప్రభుత్వం 1972వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తించి స్మారక తపాళా బిళ్లను విడుదల చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఆయనతోపాటు అధ్యాపకులు రమేష్, విజయ గౌరీ, రోహిణి, లత, కృష్ణవేణి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: ఎం.వి.జి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ 135 వ జయంతి సందర్భంగా ఈ రోజున జాతీయ గణిత దినోత్సవ వేడుకలు - 2022 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్. కె.వి. ఎల్.రాజు , గణిత శాస్త్ర విభాగాధిపతి సి. హెచ్ పూర్ణచంద్ర రావు మరియు ఇతర విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ విగ్రహానికి పుష్పమాలలు అలంకరించి పుష్పాంజలి ఘటించారు. ప్రిన్సిపాల్ . కె.వి. ఎల్.రాజు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన రంగంలో గణిత శాస్త్ర ఆవశ్యకతను ప్రతివిద్యార్థి అర్థం చేసుకొని తద్వారా గణిత శాస్త్ర అభ్యాసన చేయాలనీ సూచించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి సి.హెచ్ పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, శ్రీనివాస రామానుజన్ జీవితం యువతను ఎంతగానో స్ఫూర్తినిస్తోంది అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో సుమారు 1440 మంది విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ చరిత్ర, లాజికల్ రిడిల్స్ మరియు పజిల్స్ పై "టెస్ట్ అఫ్ ఇంటలిజెన్స్" పోటీ నిర్వహించామని తద్వారా గణిత శాస్త్ర అభ్యాసంపై విద్యార్థులలో ఇష్టాన్ని పెంపొందించేందుకు గణిత శాస్త్ర విభాగం తమవంతు ప్రయత్నాన్ని చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో "టెస్ట్ అఫ్ ఇంటలిజెన్స్" పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్స్ ను ప్రిన్సిపాల్ చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్స్, విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సత్య కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: సత్యా కళాశాలలో సర్ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళి అర్పించారు. తరువాత కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రామానుజన్ వంటి వ్యక్తులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఏదైనా ఒక పనిని అంకితభావంతో పూర్తిచేసి ఆ పనిలో విజయం సాధించాలని మరియు గణితము మన నిత్యజీవితంలో భాగమని కావున గణితశాస్త్రముతో ప్రజలందరికీ అవసరం ఉంటుందని అటువంటి గణిత శాస్త్రంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించినటువంటి శ్రీనివాస రామానుజన్ విద్యార్థులందరికీ మార్గదర్శి అని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాంపస్ ప్లేస్మెంట్ ట్రైనర్ అయినా కె శ్రీనివాస దయాసాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఆప్టిట్యూడ్ పై పట్టు సాధించాలని అప్పుడే ఏ ఉద్యోగానికైనా పోటీ పరీక్షల కైనా వెళ్లేటప్పుడు విజయం సాధించగలరని అన్నారు. ఈ అర్థమెటిక్ రీజనింగ్ విద్యార్థులకు మెలకువలను నేర్పించారు. విద్యార్థులు దేనికి ముందు ప్రయారిటీ ఇవ్వాలో ఆలోచించుకొని ఆ దశగా అడుగులు వేసుకొని వెళ్లినప్పుడు తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ గురించి విద్యార్థులు చాలా చక్కగా మాట్లాడారు. తదనంతరము విద్యార్థులు కొన్ని పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. తర్వాత శ్రీనివాస దయాసాగర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి సాయి దేవ మణి గణిత శాస్త్ర అధ్యాపకులు గణిత శాస్త్ర విద్యార్థులు పాల్గొన్నారు.

శంబర ఉత్సవ ఏర్పాట్లు పక్కాగా చేయాలి

విశాలాంధ్ర పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : శంబర ఉత్సవ ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలత అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే జనవరి 23 నుండి 25వ తేదీ వరకూ మక్కువ మండలం శంబర గ్రామంలో పోలమాంబ అమ్మవారి జాతర ఉత్సవాలు జరుగు తాయన్నారు. మారు జాతర 31వ తేదీన జరుగు తుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. క్యూ లైనులలో వచ్చు భక్తులకు త్రాగునీరు, చంటి పిల్లలకు పాలు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. గుడి ఎదురుగా ఉన్న కాలువను మరమ్మతులు చేసి, దానిపై పలకలు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు శుభ్ర పరచి, బ్లీచింగ్ వేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు ఆదేశించారు. లైటింగ్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ తాత్కాలిక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాత్కాలిక ట్రాన్స్ఫర్మర్ల ఏర్పాటు కోసం దేవాదాయశాఖ నుండి రూ.30 వేల డి.డిని విద్యుత్ శాఖకు చెల్లించాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. 5 కె.వి. కెపాసిటీ గల 5 జనరే టర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. రెండు జనరేటర్లు చదురుగుడి వద్ద, ఒకటి వనం గుడి వద్ద, ఒకటి బస్ స్టాప్ వద్ద, ఒకటి హై స్కూల్ వద్ద ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ దీపాలు, సీరియల్ సెట్లును ఉత్సవాలలో ఏర్పాటు చేసి వేడుకల వాతా వరణం కల్పించాలని పేర్కొ న్నారు. రహదార్లు, భవనాల శాఖ అధికారులు రథమునకు ఫిట్నెస్ సర్టిఫికెట్ను కమీటీ సభ్యులకు ఇవ్వాలని, జాతరలో రథము లాగే వారికి గుర్తింపు కోసం టి-షర్ట్స్ ఇవ్వాలని దేవాదాయశాఖకు ఆదేశించారు. ఆర్.టి. సి.బస్సులను నిరంతరాయంగా నడపాలని ఆర్.టి.సి. డిపో మేనేజర్ కు సూచించారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ఎ.సుభాష్, జిల్లా దేవాదాయశాఖ అధికారి కె.ఎల్.సుధా రాణి, శంబర ఉత్సవ కమిటీ ఛైర్మన్ వి.దాలి నాయుడు, కార్యనిర్వాహణ అధికారి వి.రాధాకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు స్థలం ఆక్రమణలపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం మల్లమ్మపేట రోడ్డులో దుర్గా బార్ సమీపంలో రోడ్డు స్థలం ఆక్రమణ చేసి నిర్మాణ పనులు చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను తక్షణమే నిలుపుదల చేయాలని కోప్పల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి సత్యనారాయణ, టీడీపీ నాయకులు కల్యంపూడి సత్యనారాయణ, మల్లమ్మపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంబంధిత రెవెన్యూ మున్సిపల్ అధికారులు సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ స్కూల్ గేమ్స్ అండర్-19 బాలికలు తృతీయ స్థానం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపు కోట రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ స్కూల్ గేమ్స్ అండర్-19 పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన బాలికలు జె.శ్రీయాదేవి, బి.హారిక, పి.మౌనిక, వి.చా ముండేశ్వరి (ఎస్.కోట), ఎమ్.నీలిమ (నెల్లిమర్ల) జట్టు తృతీయ స్థానం సాధించినట్లు ఈ టీమ్ చీఫ్ కోచ్, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు గురువారం తెలిపారు. ఈ అండర్ -19 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు కడపజిల్లా, ప్రొద్దుటూరులో ఈనెల 21 నుండి 23 వ తేది జరుగుతున్నాయని అన్నారు. ఇతర కోచులుగా అర్.మోహన్ రాజ్, జి.శ్రీనివాసరావు, మేనే జరుగా జె.విజయరామరాజు వ్యవహరిస్తున్నారని శ్రీరాములు తెలిపారు. 23 వతేదీన జాతీయ స్థాయిలో పాల్గొన బోయే వ్యక్తిగత విభాగం ఎంపికలో శ్రీయాదేవి, హారిక, మౌనికలు పాల్గొంటున్నారని చీఫ్ కోచ్ శ్రీరాములు వివరించారు.

పార్వతీపురం ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఉపాధ్యాయ సమస్యలపై అలసత్వం వహిస్తున్న పార్వతి పురం ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి రమేష్, ఎస్ మురళీమోహన్ మండల నాయకులు వి వసంత నాయుడు, కే.మురళి డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో అక్రమాలు చేశారని ఆరోపించారు. ఎంఈఓ తనకు నచ్చిన వారిని ఆఫీసులో ఆన్ డ్యూటీ చేయించుకుంటున్నారని నీవు ఏ సంఘము అని ప్రశ్నిస్తూ యుటిఎఫ్ లో ఉండొద్దని చెబుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు 12, 18, 24 సంవత్సరాల ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చేయడం లేదని అన్నారు. సమస్యలపై చర్చించకుండా మీరు రావద్దని చెప్పడం భావ్యం కాదని అన్నారు చర్చించి పరిష్కరించాలన్నారు ప్రత్యక్ష పోరాటమునకు దిగడం జరుగుతుందని తెలిపారు.

నందిగాంలో 'రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ'

విశాలాంధ్ర - భోగాపురం : రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని టి డిపి కార్యదర్శి కర్రోతు బంగార్రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జి పతివాడ నారాయణస్వామి నాయుడు సూచనలు మేరకు గురువారం ఇదేం కర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని భోగాపురం మండలంలోని నందిగాం పంచాయతీ లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కర్రోతు సత్యనారాయణ గ్రామంలోని ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రతి ఇంటికి తిరిగి వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని,ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రజలకు వివరించారు. కర్రోతు బంగార్రాజు, కర్రోతు సత్యనారాయణ, మాట్లాడుతూ పెరిగిన ధరల వల్ల సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదని, ఇప్పటికే చాలామంది ప్రక్క రాష్ట్రాలకు వలస పోయారని, ప్రస్తుతం ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల సీనియర్ నాయకులు నీలపు అప్పలరామి రెడ్డి, భోగాపురం క్లస్టర్ దాసరి అప్పలస్వామీ, ఇంచార్జి పిడుగు తోటరావు,పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు,మత్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి ఎల్లాజి, భోగాపురం మండల పార్టీ ఉపాధ్యక్షులు కోల రామసూరి, భోగాపురం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సీరపు శ్రీను,ముంజేరు ట సూర్యనారాయణ, ఉట్టాడ అప్పల రాము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ సర్వే డ్రోన్ ఫ్లై త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రీ సర్వేలో భాగంగా డ్రోన్ ఫ్లై త్వరగా పూర్తి చేయాలని భూపరిపాలన ప్రధాన కమీషనర్ (సి.సి.ఎల్.ఏ) జి.సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు.రీ సర్వేపై గురు వారం జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లుతో సి.సి.ఎల్.ఏ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డ్రోన్ ఫ్లై కు గ్రామ రెవిన్యూ అధికారుల సేవలు వినియోగించు కోవాలన్నారు. డ్రోన్ ఫ్లై ఉదయం 7 గంటల నాటికి ప్రారంభం కావాలని తద్వారా లక్ష్యాలు సకాలంలో పూర్తి కాగలవని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 158 గ్రామాల్లో పెండింగ్ ఉందని, త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రోజుకు వెయ్యి ఎకరాలు చొప్పున డ్రోన్ ఫ్లై జరుగుతుందన్నారు. వేగవంతం చేయుటకు అన్ని చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. జనవరి 17 నాటికి 70 శాతం వరకు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, కలెక్టర్ కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు శ్రీరామ మూర్తి, జ్ఞాన వేణి, సర్వే ఇన్స్పెక్టర్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నిజాయితి, నైతిక విలువతో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి పి. సంగం సవాల్ విసిరారు.ఈ మేరకు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్వతీపురం మండలం, పెద మరికి పంచాయతి, శివందొర వలస గ్రామంలోని గిరిజనలు సాగు చేసుకుంటున్న భూమిని పట్టణానికి చెందిన ఓ మాజీ సైనికుడు ఆక్రమించుకున్నాడని, దీనిపై గత కొన్ని నెలలుగా గిరిజనలుతో తాను పోరాటం చేస్తున్నని, అయితే ఈ విషయంలో తమపై సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా సెక్రటరీ బాస్కర్ రావులేనిపోనినిందారోపణలనుచేస్తున్నారన్నారు. నిజంగా ఆధారాలు ఉంటే తమ పార్టీ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో చర్చ జరిపి ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు.

గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదబోండపల్లి నందు గురువారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గణిత ఉపాధ్యాయులు పాలకొల్లు రామలింగ స్వామి, అమరపు సూర్యనారాయణ మాట్లాడుతూ గణితం బాగా నేర్చుకోంటే అవి ఇతర అంశాలు నేర్చుకోవడానికి దోహదపడుతుంది అని గణిత ఉపాధ్యాయులు తెలిపారు.అనంతరం క్విజ్,వకృత్వ వ్యాస రచన పోటీ రంగవల్లులు,ప్రాజెక్ట్ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్ కుమార్ ఎస్-ఎస్ఆర్.లక్ష్మి, ఈశ్వర రావు, చంద్రవదన, ప్రసాద రావు, దావీదు, దమయంతి,క్రిష్ణ మూర్తి, భావానీ దేవి,ఇందిర, జనార్ధన పిడి శ్రీనివాస రావు, క్రాఫ్ట్, డ్రాయింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదబోండపల్లిలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రామానుజన్ సంఖ్య 1729 ని విద్యార్థుల తో ఏర్పాటు చేశారు.

శృంగవరపుకోట : మండలంలోని సంతగయిరమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయని ఎంఈఓ వి.సత్యనారాయణ అన్నారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకుని హెచ్.ఎం కె.బంగారు నాయుడు ఆధ్వర్యంలో గురువారం గణిత ప్రాజెక్టుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలల వేసి ఎంఈఓ నివాళులర్పించారు. పిల్లలు తయారు చేసిన ప్రాజెక్టులు పరిశీలించి, పిల్లలను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ ప్రతీ పిల్లవాడు శ్రీనివాస రామానుజన్ గారిని ఆదర్శంగా తీసుకుని గణిత భావాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో పిల్లలు ఇంత చక్కగా ప్రాజెక్టులను తయారు చేసి వివరించడం చాలా ఆనందంగా ఉందని, ఉపాధ్యాయుల కృషి, పిల్లల పట్టుదల కనిపిస్తుందని అన్నారు. అనంతరం గణితం భోదిస్తున్న ఉపాధ్యాయులు ఎస్.ఈశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగడ కళావతి, పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణం సాయినగర్ లో ఉన్న శ్రీచైతన్య విద్యా నికేతన్ పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ గౌరీ శంకర్రావు గణితంపై విద్యార్థులకు వివిధ రకాల ప్రాజెక్టులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. గణితంపై విద్యార్థులకు ఉండే భయం వీడాలని అవగాహన కల్పించారు. గణితం దినోత్సవానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్య క్రమంలో శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాల యాజమాన్య ప్రతినిధి కొల్లి రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గరివిడి : పట్టణంలో ఉన్న శ్రీరామ్ విద్యాపీఠం లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ జి ఎస్ మోడల్ స్కూల్ నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు అందజేసిన గణిత ఉపాధ్యాయులను, అధ్యాపకులను సన్మానించారు కార్యక్రమంలో సెక్రటరీ కమలాకర్, అడ్వైసర్ బి.రవి, ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు, పాల్గొని ఉపాధ్యాయులను, అధ్యాపకులను విజేతలను అభినందించారు.

శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మాథమాటిక్స్ ఆధ్వర్యములో సర్ రామానుజన్ పుట్టినరోజు వేడుకలు గురువారం జరిగాయి. ఈ సందర్భముగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె. వాసుదేవరావు, అధ్యాపకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధారణముగా దాగి ఉన్న అంతరదృష్టి అతన్ని ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా నిలబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీలక్ష్మి, ఈరన్న, భాస్కర్, బి.సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఏ.పీ ఆదర్శ పాఠశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, బోధనేతర, సిబ్బంది పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నివాళ్ళులర్పించారు. అలాగే ప్రిన్సిపాల్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రాముఖ్యతను ఉపయోగాలను తెలియజేశారు. అలాగే విద్యార్థులచే గణితశాస్త్ర నమూనాలను ప్రదర్శింపజేసి, విద్యార్థులలో గణిత శాస్త్రంపై అసక్తిని పెంపొందింప చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు గణిత శాస్త్ర ప్రతిజ్ఞ చేశారు.

తెర్లాం : మండలంలో గురువారం ఏపీ మోడల్ స్కూల్ పెరుమలి యందు నిర్వహించబడిన "జాతీయ గణిత దినోత్సవం" కార్యక్రమంలో ఎమ్ఈఓ జే.తిర్నాథ్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా భారత దేశ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినంను పురస్కరించు కొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తర్వాత గణిత చతుర్విధ ప్రక్రియలును ప్లే లెర్న్ మెథడ్ ఆధారంగా వినూత్నంగా ప్రదర్శించారు. అదే విధంగా స్కూల్ లో ఏర్పాటు చేసిన గణిత క్లబ్ ను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గణిత ప్రదర్శనలను, నమూనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన గణిత ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గణిత శాస్త్ర పరికరాలు, నమూనాలు రూపొందించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేయబడిన సమావేశంలో పాల్గొని మానవ జీవన విధానంలో, ప్రగతిలో గణితం యొక్క ప్రాధాన్యతను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి లక్ష్మి, గణిత ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : పట్టణంలో భగవాన్ నగర్ వద్ద ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి డీఐ బంగారుబాబు నివాళులర్పించారు అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. గణిత ఆవశ్యకత, ఉపయోగాలను ఉపాధ్యాయురాలు టి.శైలజ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీహరి, డీన్ సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

బొబ్బిలి బేబీనాయనని కలిసిన బలిజిపేట టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - సీతానగరం : టీడీపీ బలిజిపేట మండల నాయకులు బొబ్బిలి దర్బారుహాలులో బొబ్బిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీ నాయనను గురు వారం కలిశారు. ఈసందర్భంగా బేబీనాయనా మాట్లాడుతూ బొబ్బిలి శుక్రవారంరానున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల నాయుడు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి మజ్జి అప్పారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాదాడ రాము, అరసాడ క్లస్టర్ ఇంచార్జ్ గుల్లబాబ్జి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో నేడు చంద్రబాబు పర్యటన

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈనెల 23న మధ్యాహ్నం 1:00 సమయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాజాం నుంచి బయలుదేరి 5గంటల 30 నిమిషాలకు బొబ్బిలి పట్టణ పరిధిలో గల గొల్లపల్లి చేరుకుంటారు. గొల్లపల్లి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ 5.30 నుంచి గొల్లపల్లి నుంచి మార్కెట్ మీదగా దక్షిణ దేవుడి ఎన్టీఆర్ విగ్రహం నుండి కృష్ణ టాకీస్ గాంధీ బొమ్మ మీదగా పోలీస్ స్టేషన్ రోడ్డు నుంచి చేరుకొని అక్కడి నుంచి రాణి మల్లమ్మ దేవి పార్కు వాటర్ ట్యాంక్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. సాయంత్రం 6:30 నుంచి 8 గంటల వరకు ప్రజలతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రి 8 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. సభ నుంచి బయలుదేరి రాజా దర్బార్ మహల్ చేరుకొని రాత్రికి అక్కడే బసవేస్తారు.

24న తెల్లవారి దర్బాల్ మహల్ ను సందర్శించి 11: 00 నుంచి 12:30 వరకు గంటలకు రైతులతో ముఖ ముఖి ముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటన్నర కు దర్బార్ మహల్ నుంచి బయటకు వచ్చి బొబ్బిలి నుండి విజయనగరం చేరుకుంటారు. ఈ మధ్యలో బొబ్బిలి దాటి మెట్టవలస, పారాది, రామభద్రపురం, గజపతినగరం, బొండపల్లి, గొట్లం మీదుగా విజయనగరం చేరుకుంటారు.

గరంగరంగా మండల సమావేశం

విశాలాంధ్ర - కురుపాం : అదికారుల పని తీరు మార్చుకోకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎంపీపీ శెట్టి. పద్మావతి ,సభ్యులు మండిపడ్డారు. గురువారం ఎంపీడీవో వివి శివరామప్ప అద్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం గరం గరంగా వాడి వేడిగా సాగింది. ఈసందర్భంగా కురుపాం, మొండెం ఖల్ ప్రభుత్వ ఆసు పత్రిలలో రిఫరల్ కేసులు తగ్గించాలని, రోగులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ నాణ్య మైన వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణ లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మొండెం ఖల్ ఆసుపత్రి వైద్యాధికారి సమావేశానికి రాకుండా సిబ్బంది రావటం పై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బంగారు నాయుడు, సంతోషీ, కురుపాం సర్పంచ్ సుజాత, జడ్పీటీసీ సుజాత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంఈఓ సత్య నారాయణ, పాల్గొన్నారు.

అవంతీస్‌లో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక గరివిడి, అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం ఉదయం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువ జయ ప్రసాద్ అధ్యక్షతన స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి.స్వామి నాయుడు, రిజిస్ట్రార్ విజయనగరం నుండి విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లా దుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించు కోవడానికి కృషి చేయాలన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలుపుతూ, దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందు తుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. అలాగే విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా శ్రీమతి అస్మా ఫర్వీన్ గారు అడిషనల్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్, విజయ నగరం నుండి విచ్చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్య సించే విద్యార్థులు క్రమశిక్షణ, ప్రణాళిక, నిబద్ధతతో చదివి ఉన్నత భవిష్యత్‌ను సొంతం చేసు కోవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్ధులందరూకు దిశా యాప్ ఆవశ్యకతను వివరించారు.

భావితరాలకు విద్యార్థులే కీలక పాత్ర

విశాలాంధ్ర - కొమరాడ : మండలంలోని కోటి పాము జిల్లా పరిషత్ హై స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చదువులు పట్ల ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ద్వారపురెడ్డి జనార్ధన అన్నారు బైజుస్ ఆన్లైన్ విద్య విధానంలో భాగంగా విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా విద్యార్థులకు టేబుల్ పంపిణీ చేశారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 12 పాఠశాలలకు 442 ట్యాబులు మంజూరు అయ్యాయని తెలిపారు. మొదటి విడతలో భాగంగా నాలుగు పాఠశాలకు 182 ట్యాబులు పంపిణీ చేస్తున్నామన్నారు. కొమరాడ కోటిపాం, విక్రమాపురం, గుణాపురం పాఠశాలలలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కోటిపాము జిల్లా పరిషత్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన పాఠశాలకు త్వరలో పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఆన్లైన్లో పొందుపరిచి ఉంటాయని ఈ విధానంతో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వమిచ్చే ట్యాబులను మంచికి వినియోగించుకునేలా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్వి అప్పారావు సర్పంచ్ సుగుణ, ఎంపీటీసీ పార్వతి, వైస్ ఎంపీపీ ఎం శరత్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు శెట్టి మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం జగనన్న పాలనలో సంక్షేమ రాజ్యం : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ రాజ్యం ఏర్పడిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 142వ రోజు ఎస్.కోట మండలం, లితిమిడిలి గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మునుపెన్నడూ లేని విధంగా అందజేస్తున్న సంక్షేమ పథకాలతో తామంతా సుఖ సంతోషాలతో జీవిసస్తున్నామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, స్థానిక సర్పంచ్ ఒబ్బిన త్రినాధమ్మ, ఎంపీటీసీ ధర్మారావు, ఒబ్బిన సతీష్,పిల్లా రమణ, గోకెడ అప్పలనాయుడు, ఒబ్బిన వినోద్, పావల కృష్ణ, వసి సర్పంచ్ బంగారు నాయుడు, కె.వెంకటరావు, ఎస్.కోట తలారి అనంత, మోపాడ కోటి, ఎంపీటీసీ కదారి అప్పయ్య, సీతంపేట నాగరాజు, సిమ్మా నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా వాలీబాల్ సబ్ జూనియర్ టీం ఎంపిక

విశాలాంధ్ర - గరివిడి : విజయనగరం జిల్లా వాలీబాల్ సబ్ జూనియర్ టీంను ఈనెల 18 న జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికులకు గరివిడి పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరందరికీ ప్రత్యేకంగా ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ టీంకు కోచ్ లు గా ఎం. గోపాలరావు, సిహెచ్. సాంబమూర్తి రాజు, వీరిరువురు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ శిక్షణకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని గరివిడి మండల వైఎస్సార్సీపీ నాయకులు అయిన జడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి, అందించారు. వీరితో పాటుగా సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఎం గోవిందు, ఎం వరుణ్ రాజ్, ఎం మోహన్, జి అప్పారావు వీరంతా సహాయం అందించారు. ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు జరుగు అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలలో ఈ టీం పాల్గొంటుందన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 24న విజయనగరంలో జరిగే బహిరంగ సభకు బొబ్బిలి నుండి గజపతినగరం మీదుగా రోడ్డు మార్గంలో ఘన స్వాగతం పలకడమే కాకుండా విజయనగరంలో జరగనున్న బహిరంగ సభ కు గజపతినగరం నియోజకవర్గం లోగల అన్ని మండలాల నుండి పదివేల జనాభా తరలించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చిన్నమనాయుడు లంక సత్యనారాయణ మిత్తి రెడ్డి ఈశ్వరరావు గోవింద మిత్తి రెడ్డి వెంకటరమణ గౌరి నాయుడు తదితరులు పాల్గొన్నారు

ముమ్మరంగా పూడికతీతలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సూరమ్మపేట గ్రామ పంచాయ తీలోని సూరమ్మపేట, మరిపివలస, చిన్నారాయుడు పేట గ్రామాలలో కాలువల్లో పేరుకుపోయిన పూడికను, పారిశుధ్య నిల్వలు తీసివేసే కార్యక్రమం నిర్వహించారు. తీసిన చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పలనరసమ్మ, సాంబన్నదొర, సెక్రెటరీ ధనలక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లీదండ్రుల ఆశయాల్ని నెరవేర్చిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గ్రామీణ విద్యార్థులు తమ తల్లీ దండ్రులు ఆశయాలను నెరవేర్చేలా వారంతా జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించాలనేదే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం మండలంలోని ఏం అర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బై జ్యూస్' ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజా ప్రతినిధులుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్ప సంకల్పంతో ఉన్నారని చెప్పారు. బైజుస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేస్తుకుందని అందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బరోసా కలోంచడం జరుగుతుంది అని చెప్పారు. మన ముఖ్యమంత్రి ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని అందుకు పేదరికం అడ్డు రాకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నారు అని అందుకు అవసరం అయిన అనేక విద్యా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగినది అని ప్రతి విద్యార్థి తల్లికి అమ్మ ఒడి పథకం కింద పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయం చేస్తుంద న్నారు, మధ్యాహ్నం పౌష్టికరమైన భోజనం, విద్యా కానుక కిట్లు అందించి వారి బాగోగులకు ముందడుగు వేస్తుందన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు కింద ఫీజు రీయింబర్స్మెంట్, వసతి గృహాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని, విద్యార్థులలో తార తమ్యాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఏక రూప దుస్తులు అందజేసి వారిలో సమాన భావం పెంపొందిస్తుంది అని చెప్పారు. రాష్ట్ర సీఎం వైయస్ జగన్ గారి ఉన్నత సంకల్పానికి విద్యార్థులు అందరూ చేతులు కలపాలని, కృషితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని, మీ తల్లిదండ్రుల ఆశయాలను నెర వేర్చేలా కష్టపడి రాష్ట్ర కీర్తిని పెంపొందించేలా విద్యార్థులు అంతా చదువుకోవాలి అని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు ట్యాబ్ తో పాటు అందులో బై జూస్ సంస్థ వారు పెట్టిన సాఫ్ట్ వేర్ వెరసి ఒక్కో టాబ్‌కి సుమారుగా 32 వేల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్పర్సన్ ఏం భాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్ గ్రామ సర్పంచ్ వంగ పండు లక్ష్మి, వైస్ సర్పంచ్ వంగపండు త్రినాథ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు లతో పాటుగా ఇతర ప్రజా ప్రతినిధులు జీ శంకర్రావు, బి రవి కుమార్, జిల్లా డిప్యూటీ డిఈవో, ఎంపిడిఓ, ఎంఈఓ పాల్గొన్నారు.